అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
శుక్రవారం 09 జూన్ 2023

బాధిత కుటుంబానికి సరుకుల పంపిణీ

తాంసి : మానసిక వ్యాధితో బాధపడుతున్న భీంపూర్ మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన గిరిజన కుటుంబానికి రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఆర్థిక సాయం అందజేశారు. కొట్నాక్ గోపాల్‌తో పాటు ఆయన కూతురు అనురాధ పుట్టుక నుండి మానసిక వ్యాధితో బాధపడుతోంది. కుటుంబ దీన స్థితిని స్టేటస్‌లో చూసి నిర్మల్‌కు చెందిన ఐ.కార్తీక్ సంవత్సరం వరకు నెలనెల వంట సరుకులు అందించడానికి ముందుకు వచ్చాడు. భార్య లక్ష్మికి నెలకు కావాల్సిన వంట సరుకులను అందించారు. అదే విధంగా తండ్రికి, కూతురికి వైద్యానికి అయ్యే ఖర్చులను భరించడానికి ముందుకొచ్చాడు. ఈ నెల చివరి వారంలో హైదరాబాద్‌లో చికిత్స చేయిస్తానని కుటుంబానికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ప్రకాశ్‌రావ్, కార్తీక్, హన్మంత్ పాల్గొన్నారు.



బీసీ కులాల బలోపేతానికే అడహక్ కమిటీలు

ఆదిలాబాద్ అర్బన్ : బీసీ కులాల ఐక్యత, గ్రామ, మండల స్థాయిలో సంఘం బలోపేతం కోసం కొత్తగా అడహక్ కమిటీలను వేస్తున్నట్లు బీసీ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఎలక్ట్రానిక్ మీడియాలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 11న ఆదిలాబాద్, మావల మండలాల కమిటీలను ఎన్నుకుంటామన్నారు. బీసీ సంఘ భవనంలో ఉదయం 10.30గంటలకు నిర్వహించే కార్యక్రమానికి 36 కులాల బీసీలు హాజరు కావాలని కోరారు. ప్రభుత్వం కుల వృత్తుల వారికి అందించే రుణాల కోసం కుల, ఆదాయ ధ్రువీకరణల జారీలో జాప్యం జరుగుతున్నందున దరఖాస్తు గడువు పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



హామీల అమలుపై ఆశలు..!

- నెరవేరని సింగరేణి కార్మికుల సొంతింటి కల
- అమలు కాని హైపవర్ కమిటీ వేతనాలు
- కొత్త బావుల ఏర్పాటుపైనా ఎదురుచూపులు
- నేడు మంచిర్యాలకు సీఎం కేసీఆర్ రాక
- సమీకృత కలెక్టరేట్..పలు అభివృద్ధి పనులు ప్రారంభం
- కుల, చేతివృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సాయం పథకానికి శ్రీకారం

మంచిర్యాల జిల్లా పేరు చెప్పగానే ముందుగా గుర్తుకొచ్చేది సింగరేణి గనులే. నల్లబంగారు నేలగా పిలువబడే ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం గతంలో హామీలు ఇచ్చింది. ముఖ్యంగా సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేస్తామని చెప్పింది. ఇప్పటికే కొన్నింటిని అమలు చేస్తున్నా.. మిగిలిన సమస్యలు మాత్రం అలాగే అపరిష్కృతంగా ఉండిపోయాయి. తాజాగా ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో పర్యటించనున్నారు. నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవనంతో పాటు మంచిర్యాల- అంతర్గాం మధ్య గోదావరి నదిపై నిర్మించిన వంతెన, రూ.1600కోట్లతో చేపట్టిన చెన్నూర్ లిఫ్ట్ ఇరిగేషన్, నూతన మెడికల్ కళాశాలలతో పాటు రూ.కోట్లాది నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. సాయంత్రం 4గంటల నుంచి సభ ప్రారంభం కానుందని అధికారవర్గాలు చెబుతున్నాయి.


ప్రారంభానికి ముస్తాబైన కలెక్టరేట్

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఇది వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మున్సిపాలిటీగా ఉన్న మంచిర్యాల రాష్ట్ర ఆవిర్భావనంతరం నూతన జిల్లాగా ఏర్పడింది. జిల్లాగా ఏర్పాటుచేయాలని ఈ ప్రాంత ప్రజల అనేక ఏండ్ల కలను ప్రభుత్వం నెరవేర్చింది. దీంతో నాణ్యమైన వైద్యసేవలు లభించేందుకు ప్రత్యేకంగా మెడికల్ కళాశాల మంజూరు చేసింది. వీటితో పాటు సింగరేణి ప్రాంత అభివృద్ధికి కృషిచేస్తామని భరోసా ఇచ్చింది. సింగరేణిని నమ్ముకొని జీవిస్తున్న వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం ఇది వరకే కొన్ని హామీలు ఇచ్చింది. 2018 ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మంచిర్యాలలో పర్యటించిన సమయంలో బొగ్గు నిల్వలు ఉన్న చోట్ల కొత్తగా బావుల నిర్మాణం చేపడుతామని పేర్కొన్నారు. కార్మికుల కోసం 10వేల క్వార్టర్లు నూతనంగా నిర్మిస్తామని.. 200గజాల స్థలాన్ని కేటాయించి సొంతింటి కలను నెరవేరుస్తామని చెప్పారు. కార్మికులు పదవీ విరమణ పొందిన తర్వాత క్వార్టర్ వారికే చెందేలా సొంతం చేస్తామని భరోసా ఇచ్చారు. మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికుల డిపెండెంట్ వయసును 35ఏండ్ల నుంచి 40ఏండ్లకు పెంచుతామని, తాగునీటి సౌకర్యం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. రెగ్యూలర్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా హైపవర్ కమిటీ వేతనాలు అందించేలా చర్యలు చేపడుతామన్నారు. కానీ ఇవి అమలు కాలేదు.తాజా పర్యటనలో ముఖ్యమంత్రి వీటిపై నిర్ణయం తీసుకొని కార్మికులకు తీపి కబురు అందిస్తారని ఆశతో ఉన్నారు. ముఖ్యంగా కిందటేడాది భారీ వర్షాల కారణంగా ఎన్టీఆర్ కాలనీని వరదలు ముంచెత్తాయి. ఈ సమయంలో బాధితులను ఆదుకునేందుకు ఆర్థిక సాయం అందజేస్తామని ప్రభుత్వం హామీనిచ్చింది. కానీ ఇంత వరకు బాధితులకు స్వాంతన లభించలేదు. తాజా సీఎం జిల్లా పర్యటనతో తమ ఆశలు నెరవేరుతాయని జనం ఆకాంక్షిస్తున్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

మంచిర్యాలలో ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంతో పాటు రూ.510కోట్లతో గుడిపేటలో చేపట్టిన మెడికల్ కళాశాల, మార్కెట్‌యార్డులో 380 పడకల ఆస్పత్రి, రూ.164కోట్లతో చేపట్టిన మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జిని ప్రారంభించనున్నారు. చెన్నూర్ నియోజకవర్గంలో కాళేశ్వరం నుంచి లక్ష ఎకరాలకు సాగునీరందించేందుకు రూ.1658 కోట్లతో నిర్మించిన ఎత్తిపోతల పథకం, మందమర్రి పట్టణ సమీపంలో రూ.500కోట్లతో నిర్మించబోయే పామాయిల్ ఫ్యాక్టరీ పనులకు భూమిపూజ చేయనున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశారు. సుమారు లక్ష మందితో ముఖ్యమంత్రికి స్వాగతం పలికి భారీ బహిరంగ సభను ఏర్పాటుచేయనున్నారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేస్తున్నారు.



మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఫిష్ ఫెస్టివల్‌కు హాజరైన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ-నిర్మల్

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో చేపల ఉత్పత్తుల వంటకాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్లనే రాష్ట్రంలో మత్స్య సంపద ఘణనీయంగా పెరిగిందన్నారు. సమగ్ర మత్స్య అభివృద్ధి పథకం ద్వారా మత్స్య కార్మికులకు సబ్సిడీపై వలలు, మోపెడ్ వాహనాలను అందించడం జరుగుతుందన్నారు. చేపలు మార్కెటింగ్ చేసుకునేందుకు నిర్మల్, భైంసా, ఖానాపూర్‌లో మోడల్ మార్కెట్లను నిర్మించడం జరిగిందన్నారు. ఆరోగ్యానికి చేపలు మేలని డాక్టర్లు పేర్కొంటున్నారని తెలిపారు. చేపల వంటకాలపై మేళా నిర్వహించడం మత్స్య కార్మికుల మహిళా జీవనోపాధికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. జిల్లాలో ప్రతి సంవత్సరం 5లక్షల చేప పిల్లలను సబ్సిడీపై అందించడం జరుగుతుందని తెలిపారు. 2014 ముందు జిల్లాలో 150 కార్మిక సంఘాలు ఉంటే, ప్రస్తుతం 210కి చేరుకున్నాయని తెలిపారు. రైతులకు చేపల చెరువుల నిర్మాణానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల చేపల వంటకాల ప్రదర్శనను తిలకించారు. వంటకాలను పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, సోన్ జెడ్పీటీసీ జీవన్‌రెడ్డి, మత్స్య శాఖ అధికారి నరసింహారావు, ఎఫ్‌డీఓ సుమలత, ఎఫ్ఎస్ఓ రంజిత్ కుమార్, గాయసుద్దిన్, రాజేందర్, దామోదర్, కృష్ణవేణి, సప్న చక్రపాణి, గోవర్ధన్, మధుకర్, రాజేష్, గోనుగొప్పుల నర్సయ్య, కండల భోజన్ పాల్గొన్నారు.

బ్రిజ్ భూషణ్‌చరణ్‌సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

- రెజ్లర్లలకు మద్దతుగా టీఎస్‌యూటీఎఫ్ 2కె రన్



నవతెలంగాణ-ఆదిలాబాద్

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ, రెజ్లర్‌ల సమాఖ్య అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని టిఎస్‌యూటీఎఫ్ రాష్ట కార్యదర్శి ఏ.వెంకట్ అన్నారు. రేజ్లర్ల పోరాటానికి మద్దతుగా గురువారం టిఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ రిమ్స్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ తమపై బ్రిజ్ భూషణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని మహిళా రెజ్లర్లు కొన్ని రోజులుగా ఢిల్లీలో ధర్నా చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మహిళలపై రోజురోజుకు వేధింపులు అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వాలు ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకొని అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు స్వామి, అశోక్, పెటా అధ్యక్షులు పార్థసారథి, టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యక్షులు సూర్యకుమార్, కోశాధికారి కిష్టన్న , కార్యదర్శులు, శ్రీనివాస్, విలాస్, గౌస్ మొహినుద్దీన్, శివన్న, సోషల్ మీడియా కన్వీనర్ కె శంకర్, స్పోర్ట్స్ కన్వీనర్ చిన్నయ్య, కల్చరల్ కన్వీనర్ లక్ష్మినారాయణ, ఆడిట్ మెంబర్ అశోక్‌రెడ్డి, మండల బాధ్యులు అశోక్, సంతోష్, గంగాధర్, రాజ్‌కుమార్, గోవర్ధన్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

ముథోల్ : ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని విఠోలి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై సాయికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం... విఠోలి గ్రామానికి చెందిన లక్ష్మణ్ (35) తనకున్న రెండు ఎకరాల భూమిని కౌలుకు ఇచ్చేసి వృత్తిరీత్యా చేపలు పడుతూ జీవనం కొనసాగించేవాడు. కొన్ని రోజుల నుండి తాగుడుకు బానిసై కుటుంబ బాధ్యతలు భారమై మానసికంగా కుంగిపోయాడు. బుధవారం రాత్రి తన కుటుంబ సభ్యులందరూ ఇంటి బయట నిద్రపోగా మృతుడు ఇంటిలోకి వెళ్లి ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెల్లవారుజామున ఇంట్లోకి వెళ్లి చూడగా లక్ష్మణ్ మృతి చెంది ఉన్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శిగా బొరంచు శ్రీకాంత్‌రెడ్డి



అదిలాబాద్ రూరల్ : రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శిగా మావల మండల కేంద్రానికి చెందిన బొరంచు శ్రీకాంత్‌రెడ్డిని నియమించారు. గురువారం దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత నివాసం రాష్ట్ర అధ్యక్షులు సుంకేట అన్వేష్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కిసాన్ మల్లేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చెర్మెన్ సంజీవ్‌రెడ్డి, మావల మండల అధ్యక్షులు శేఖర్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

అడవుల రక్షణకు విశేష కృషి

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- హరితవనంలో సఫారీ రైడ్ ప్రారంభం



నవతెలంగాణ-సారంగాపూర్

సీఎం కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం అడవులు, వన్యప్రాణుల సంరక్షణ, పచ్చదనం పెంపుకు విశేష కృషి చేస్తోందని అటవీ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మండలంలోని చించోలి(బి) సమీపంలో గండిరామన్న హరితవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన జంగల్ సఫారీని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సఫారీ వాహనాన్ని మంత్రి స్వయంగా 5 కిలో మీటర్లు నడిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలు నాటుతున్నామని, ఇప్పటికే లక్ష్యాన్ని అధిగమించామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నామన్నారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అడవుల సంరక్షణ చర్యలతో వన్య ప్రాణుల సంఖ్య పెరిగిందని, మహారాష్ట్రలోని తడోబా టైగర్ రిజర్వ్ నుంచి కవ్వాల్ టైగర్ రిజర్వ్ జోన్‌కు పులులు వలస వచ్చి ఆవాసం ఏర్పాటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. జిల్లా కేంద్రాన్ని పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెస్తున్నామన్నారు. అడవుల ప్రత్యేకత కాపాడుతూనే, పర్యావరణహిత టూరిజాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గండిరామన్న హరితవనంలో సందర్శించే వారికి సరికొత్త అనుభూతిని కల్పించేందుకు రెండు ప్రత్యేక ఓపెన్‌టాప్ సఫారీ వాహనాలతో పాటు పెట్రోలింగ్ వాహనాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. వీటి కోసం రూ.39 లక్షల వెచ్చించామని తెలిపారు. అర్బన్ పార్కులో జంగల్ సఫారీని నిర్వహించడం అద్భుతంగా ఉందని కొనియాడారు. పార్కులో అడ్వెంచర్ కార్యక్రమాలతో పాటు పిల్లలు, పెద్దలందరికీ ఆహ్లాదం, వినోదం కలిగించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. హరితవనంలో కోతుల సంరక్షణ, పునరావాస కేంద్రం, మూషిక జింకల పార్కు, చైన్ లింక్, ఎకో హట్స్, సైక్లింగ్, వాచ్ టవర్స్ చిన్న పిల్లల ఆట స్థలం లాంటి సౌకర్యాలను సందర్శకుల కోసం ఇప్పటికే అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 19న నిర్వహించనున్న హరితోత్సవ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్(హెూఫ్) ఆర్‌యం డొబ్రియల్, జడ్పీ చైర్ పర్సన్ విజయలక్ష్మిరెడ్డి, కవ్వాల్ టైగర్ రిజర్వ్ జోన్ ఫీల్డ్ డైరెక్టర్ వినోద్‌కుమార్, కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఎస్పీ ప్రవీణ్ కుమార్, బాసర సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ శర్వణన్, జిల్లా అటవీ అధికారి హిరామత్, జిల్లా రైతుబంధు అధ్యక్షులు వెంకట్ రామ్‌రెడ్డి, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, అడెల్లి ఛైర్మెన్ అయిటి చందు, మార్కెట్ ఛైర్మెన్‌లు ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, చిలుక రమణ, సొసైటీ ఛైర్మెన్‌లు నారాయణరెడ్డి, మాణిక్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల కన్వీనర్ మాధవ్‌రావు, నాయకులు రాజ్‌మహమ్మద్, గ్రామ సర్పంచ్ చాట్ల లక్ష్మీ రమేష్, ఎంపీటీసీ ఎస్. వెంకటరమణారెడ్డి, చందు, కాశీనాథ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం రెవెన్యూ గార్డెన్‌లో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేపల ఆహార పండుగ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. తొలుత మత్స్య శాఖ అభివృద్ధి ప్రగతి నివేదికను జిల్లా మత్స్య శాఖ అధికారి వై.సాంబశివరావు సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తోందన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి మత్స్య అభివృద్ధి శాఖ ద్వారా జిల్లాలో 5.62 కోట్ల చేప పిల్లలు, 46 లక్షల రొయ్య పిల్లలను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. మత్స్య అభివృద్ధి పథకం కింద ద్విచక్ర వాహనాలు, లగేజి ఆటోలు, చేపల ట్రేలు, వలలు, లైఫ్ జాకెట్స్, సంచార చేపల వాహనాలను 75శాతం సబ్సిడీతో అందించామన్నారు. గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పథకం కింద మరణించిన మత్స్య కార్మిక కుటుంబాల సభ్యులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మండల కేంద్రాలలో చేపల మార్కెట్ నిర్మాణం కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు చేపల ఆహార పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్‌లను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, ఎంపీపీ గోవర్ధన్, మత్స్య సహకార సంఘాల ప్రతినిధులు, మత్స్యకారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లారీల కోసం ఎదురు చూపులు

- రైతులకు తప్పని పడిగాపులు
- తూకాలు పూర్తయినా తరలని ధాన్యం



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

ధాన్యం తూకాలు పూర్తయినా బస్తాలను తరలించేందుకు లారీలు రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. లారీల కోసం రైతులకు రోజు నిరీక్షణ తప్పడం లేదు. మండలంలో ఖానాపూర్, మస్కాపూర్, సుర్జాపూర్, మేడంపెల్లి, బాదనకుర్తి, పాతెల్లాపూర్, సత్తనపెల్లి, కొత్తపేట్, రాజూరా తదితర గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. నెల రోజుల నుంచి కొనుగోళ్లు చేస్తున్నారు. రెండు మూడు సెంటర్లు మినహా మిగతా కొనుగోలు కేంద్రాలన్నింటిలో ధాన్యం తూకాలు దాదాపుగా పూర్తయ్యాయి. అంతవరకు బాగానే ఉన్నా ధాన్యం బస్తాలను తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది.

పట్టించుకోని అధికారులు

ఖరీఫ్ సమీపించినా వడ్లకుప్పల వద్దనే రైతులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. విత్తనాలను సేకరించుకునే సమయంలో ఇలాంటి దుస్థితి నెలకొనడంతో సదరు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖానాపూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోళ్లు నాలుగు రోజుల క్రితమే పూర్తయ్యాయి. లారీలు రాకపోవడంతో హమాలీలు పనిలేక ఖాళీగా ఉంటున్నారు. హమాలీలు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారుకావడంతో తమ సొంత ప్రాంతానికి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ధాన్యం బస్తాలు తడవకుండా కవర్లు కప్పి ఉంచినప్పటికీ భారీ వర్షం పడితే మాత్రం మరింత పనిభారం పెరిగే దుస్థితి నెలకొంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో అధికారులు శ్రద్ధ వహించి లారీలను తెప్పించి ధాన్యం తరలించాలని రైతులు కోరుతున్నారు.

20రోజులుగా ఎదురు చూస్తున్నాం : బిక్కి రాజన్న, రైతు అంబేద్కర్‌నగర్



వడ్లు మార్కెట్‌కు తెచ్చి 20 రోజులు అవుతోంది. లారీలు రాక పడిగాపులు కాస్తున్నాం. ఖరీఫ్ విత్తనాలు తెచ్చుకునే సమయంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉండటం బాధగా ఉంది. అధికారులు పట్టించుకోవాలి.

రైతులు ఆందోళన చెందొద్దు : రాజమోహన్, తహసీల్దార్



లారీలను రప్పించి రైతుల ధాన్యాన్ని వెంటనే తరలిస్తాం. ట్రాన్స్‌పోర్ట్ నిర్వాహకులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నాం. రెండ్రోజుల్లో ధాన్యం తరలింపు ప్రక్రియ పూర్తవుతుంది.

హామీలు మరిచి ఉత్సవాలతో కాలక్షేపం

నవతెలంగాణ-ఉట్నూర్

సీఎం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక ఉత్సవాల పేరుతో కాలక్షేపం చేస్తున్నారని కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు, జెడ్పీటీసీ రాథోడ్ చారులత విమర్శించారు. గురువారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు చెల్లించని ప్రభుత్వం, చెరువులు నిండుకుండలుగా దర్శనమిస్తున్నాయని పేర్కొంటూ చెరువుల పండుగ నిర్వహించడం విచారకరమన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, మరోవైపు ప్రభుత్వం సంబరాలు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి గోదాములు లేవన్నారు. వర్షాలకు తడిసిన పంటలకు గిట్టుబాటు ధర రాక సగం ధరకే అమ్ముకుని నష్టపోతున్నారని విమర్శించారు. యూరియా, డీఏపీ ధరలు పెరిగిపోయి రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతుబంధు పేరుతో ప్రభుత్వం అన్ని సబ్సిడీలు ఎత్తివేసిందని విమర్శించారు. మండలంలో చెరువుల కింద కెనాల్ లేక పంటలు ఎండిపోతున్నాయని, మిషన్ కాకతీయ పేరుతో కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే దోచుకోవడం, దాచుకోవడానికే పరిమితమై ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఎవరూ సంతోషంగా లేరని, ఉద్యోగులు సైతం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రతినెల ఒకటో తారీకున జీతం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, నాయకులు కోమటిరెడ్డి మల్లారెడ్డి, కలీం, సిడాం శేషు, రాథోడ్ సాయి పాల్గొన్నారు.



రుణాల దరఖాస్తు గడువును పెంచాలి

నవతెలంగాణ-భైంసా

రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులకు అందిస్తున్న లక్ష రూపాయల రుణ గడువును పెంచాలని బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ సుంకెట పోశెట్టి డిమాండ్ చేశారు. గురువారం భైంసాలోని ఆర్డీఓ కార్యాలయంలో కుల సంఘాల నాయకులతో కలిసి వినతిపత్రాన్ని అందించారు. దరఖాస్తు గడువును జులై మొదటి వారం వరకు పెంచాలని అన్నారు. అదేవిధంగా రెవెన్యూ అధికారులు కుల ఆదాయ ధృవీకరణ పత్రాలు త్వరితగతిన ఇచ్చేలా చూడాలని అన్నారు. షరతులు లేకుండా అర్హులైన అందరికీ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో కుమ్మరి సంఘం నాయకులు లింగన్న, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు విక్రమ్, దిలీప్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు రాములు, శివాజీ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-ముధోల్

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని భైంసా సివిల్ జడ్జి దేవేంద్ర బాబు అన్నారు. గురువారం మండలంలోని మచ్కల్, రాంటెక్ గ్రామాల్లో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. మానవ హక్కుల గురించి వివరించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు. యువత చేడు వ్యసనాలకు దూరంగా ఉండి, అమ్మ నాన్న కన్న కలలను సహకారం అయ్యే విధంగా చూడాలని అన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉన్నచో లోక్అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని సూచించారు. రాజీమార్గమే రాజమార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయికిరణ్, న్యాయవాదులు మాధవి, రఘువీర్, సర్పంచ్‌లు అశ్విని మైశాజీ, వత్సలాబాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



నవతెలంగాణ-తాంసి

మండలంలోని పొన్నారి అంగన్‌వాడీ-2 కేంద్రంలో గురువారం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రసనా, గర్భిణులకు శీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత మాట్లాడుతూ గర్భిణులు అంగన్‌వాడీలో అందించే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు. చిన్నారుల ఎత్తుకు, బరువుకు తగ్గట్టుగా అవసరమయ్యే పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రానికి క్రమం తప్పకుండా రావాలని అంగన్‌వాడీ టీచర్లు అందించే సలహాలు, సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు గడుగు దేవమ్మ, గంగమ్మ పాల్గొన్నారు.

విద్యార్థినులను సకాలంలో పాఠశాలకు పంపించాలి



నవతెలంగాణ-నార్నూర్

ఈనెల 12న పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నందున విద్యార్థినులు తప్పని సరిగా సకాలంలో పాఠశాలకు పంపించాలని జామడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పోషకులకు సూచించారు. గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ముక్తాపూర్, నాగల్‌కొండ, దేవారిగూడ, బెతాల్ గూడ గ్రామంలో తిరిగి పాఠశాలలో చదువుతున్న విద్యార్థినుల ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు విద్యపై అవగాహన కల్పించి కొత్త ప్రవేశాలు కల్పించారు. విద్యార్థినులకు సకాలంలో పాఠశాలకు పంపించాలని కోరారు. ఇందులో ఉపాధ్యాయులు కైలాస్, ఆడే విశ్వనాథ్, పుష్పలత, హరిచంద్, శివాజీ, గంగాధర్, చంపావతి, మల్కు, బాలాజీ, రాజు, రవీందర్, సుజాత, రాజ్యలక్ష్మి, సునీత ఉన్నారు.

బాసర ఆలయంలో భక్తుల సందడి



నవతెలంగాణ-బాసర

సరస్వతి దేవి అమ్మవారి ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. వేసవి సెలవులు, శుభ ముహూర్తాలు ఉండటంతో అమ్మవారిని దర్శించుకోడానికి తెలుగు రాష్ట్రాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం నుండి భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, నది తీరాన గల శివాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు చిన్నారులు అమ్మవారి దర్శన, అక్షరాభ్యాస క్యూలైన్‌లలో బారులు తీరారు. అమ్మవారి అక్షరాభ్యాస మండపాలలో భక్తులు తమ చిన్నారులకు ఆలయ అర్చకులచే ప్రత్యేక అక్షరాభ్యాస పూజలు జరిపించారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి అన్నదాన సత్రంలో భక్తులకు ఆలయం తరపున ఉచిత అన్నదాన ప్రసాద వితరణ చేశారు. అక్షరాభ్యాస పూజలు లడ్డు ప్రసాదాల విక్రయాల ద్వారా ఆలయానికి రూ.15లక్షల వరకు ఆదాయం సమకూరినట్టు ఆలయ అధికారులు తెలిపారు.

యువతి వివాహానికి రూ.10 వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-కడెం

టీమ్ జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం గిరిజన యువతి వివాహానికి ఆర్థిక సాయంగా రూ.10వేలు అందజేశారు. చిట్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని గోండుగూడకు చెందిన నిరుపేద గిరిజన యువతికి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా టీమ్ జననీ అధ్యక్షులు తోట సుమిత్ రామ్ మాట్లాడుతూ సమాజంలో నిరుపేద అన్న భావనతో ఎవరు ఆత్మ స్థైర్యం కోల్పోకూడదనే లక్ష్యంతో ఇలాంటి వారికి తమవంతు సాకారం అందించి, ఆత్మ స్థైర్యం నింపాలని అన్నారు. నిరుపేదలను టీమ్ జననీ సోదరీమణులుగా భావించి సాయం అందించడంలో టీమ్ జననీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసులు టీమ్ జననీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీమ్ జననీ సభ్యులు తోట సత్యం, న్యాయవాది వెంకట మహేంద్ర, దశరథ్, నిఖిల్, స్థానిక నాయకులు అత్రం మధు, గూడెం సభ్యులు పాల్గొన్నారు.

ఇసుక రవాణ చేస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-కడెం

మండలంలోని చిట్యాల గ్రామ పరిధిలో అక్రమంగా వేసిన ఇసుక కుప్పలను గుర్తించి దాదాపు 35 ట్రాక్టర్ల ఇసుకను పంచనామ నిర్వహించి స్వాధీనం చేసుకున్నామని కడెం తహసీల్దార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి చర్యల కొరకు జిల్లా అధికారులకు నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా జరిగినచో తగిన చర్య తీసుకుని వాహనాలను సీజ్ చేస్తామని, తహసీల్దార్ చిన్నయ్య పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వం వైభవం వచ్చేనా..?

- దిద్దుబాటుకు అధిష్టానం చర్యలు
- అమెరికాలో రేవంత్‌రెడ్డిని కలిసిన ఎన్ఆర్ఐ



నవతెలంగాణ-ముధోల్

ముధోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతానికి అధిష్టానం దిద్దుబాటు చర్యలను చేపట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ముధోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీలోకి వలసలు పెరగడంతో ఆ పార్టీ డీలా పడింది. దీంతో పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. ఇందులో భాగంగా గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన మాజీ జెడ్పీటీసీ ఎన్ఆర్ఐ విజయకుమార్‌రెడ్డి అమెరికా నుండి రానున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఒకప్పుడు ఓ వెలుగు వెలిగింది. అయితే ఇటీవల కాలంలో పార్టీ నుండి జిల్లా, మండల, గ్రామ స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు బీజేపీకి భారీగా వలస వెళ్లారు. ప్రధానంగా పార్టీ జిల్లా అధ్యక్షులు రామారావు పటేల్ బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ నామమాత్రంగా మారిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గంలో కాంగ్రెస్‌ని బలోపేతం చేయాలంటే బలమైన నాయకుడు కావాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. ఇందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. ముధోల్ మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామానికి చెందిన విజయకుమార్‌రెడ్డి గతంలో సర్పంచ్‌గా, జెడ్పీటీసీగా పనిచేశారు. అలాగే గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ కోసం పనిచేశారు. అయితే పార్టీలో బాధ్యతలు ఇవ్వకపోవడంతో తిరిగి అమెరికాకు వెళ్లిపోయాడు. తాజాగా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవడానికి అధిష్టానం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. దీంతో రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు వివిధ నాయకుల బలబలాలపై ఓ అంచనాకు వచ్చినట్లు సమాచారం. ఇందులో భాగంగా కాంగ్రెస్ నాయకుడు ఎన్నారై విజయకుమార్‌రెడ్డితో సంప్రదింపులు జరిపినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. విజయకుమార్‌రెడ్డి సర్పంచ్‌గా, జెడ్పీటీసీగా పని చేయటంతో పాటు నియోజకవర్గ వాసి కావడంతో, అనుభవంతోపాటు, మంచి విద్యావంతుడు, న్యాయవాది అయినందున ఆయనను ముధోల్‌కు రప్పించడానికి సంప్రదింపులు జరిపినట్లు సమాచారం.

రేవంత్‌రెడ్డిని కలిసిన ఎన్ఆర్ఐ...



అమెరికా పర్యటనలో ఉన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని ఎన్ఆర్ఐ విజయకుమార్‌రెడ్డి కలిసినట్టు తెలుస్తోంది. ముధోల్ రాజకీయ పరిస్థితులపై చర్చించిన్నట్లు సమాచారం. అమెరికాలో ఉన్న విజయకుమార్ ఈ నెలలో రానున్నట్లు కార్యకర్తలు తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పర్యటన అమెరికాలో ఉండటంతో ఆగిపోయినట్లు పేర్కొంటున్నారు. ఏదేమైనా ముధోల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

- ఏఓ ప్రమోద్‌రెడ్డి

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

నాణ్యమైన విత్తనాలను, ఎరువులను రైతులకు అందించాలని మండల వ్యవసాయ అధికారి ప్రమోద్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్, సీడ్స్ దుకాణాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా దుకాణాల్లోని ఎరువులు విత్తనాలకు సంబంధించిన లైసెన్సులు, రికార్డులను, విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వద్దకు వచ్చే రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేటుకు అమ్మ వద్దని, రైతులకు గడువు ముగిసిన ఎరువులు, పురుగులమందులు అమ్మ వద్దని అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేయబడతాయని హెచ్చరించారు. రైతులు దుకాణదారులు విక్రయించే విత్తనాలను ఎరువులను గుడ్డిగా నమ్మకుండా ఒరిజినల్ బిల్లు తీసుకొని కొనుగోలు చేయాలని సూచించారు. అంతేకాకుండా మండలంలో నకిలీ విత్తనాలు చలామణి కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, నకిలీ విత్తనాలు అమ్మితే స్థానిక పోలీసు సిబ్బందికి, వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, సీడ్స్ ఫర్టిలైజర్ యజమానులు పాల్గొన్నారు.

ఘనంగా ఊరురా చెరువుల పండుగ



నవతెలంగాణ-ముధోల్

మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం ఘనంగా ఊరూరా చెరువు పండుగను నిర్వహించారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ పండుగను నిర్వహించారు. చెరువు కట్టకు తోరణాలతో అలంకరించారు. బతుకమ్మ ఆడుతూ, బోనాలు మంగళహారతులతో భాజభజంత్రీల మధ్య గ్రామాల్లో చెరువుల వద్దకు వెళ్లారు. సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సహపంక్తి బోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్, జెడ్పీటీసీ సరోజనరెడ్డి, ఎంపీడీఓ సురేష్‌బాబు, ఎంపీఓ అమీర్‌ఖాన్, ఏపీఓ శిరీషరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు ప్రత్యేక అధికారులు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు మండలంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఊరురా చెరువుల పండుగ అట్టహసంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో గంగపుత్రుల వలలతో ఊరేగింపుగా చెరువుల వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్ తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల్లో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. మండలకేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్ ఆధ్వర్యంలో బతుకమ్మలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, స్థానిక సర్పంచ్ ముత్యంరెడ్డి, నీటి పారుదల శాఖ సిబ్బంది, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ట్యాంక్ బండ్‌ను మూసీ నదిగా మార్చారు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ చెరువును ట్యాంక్ బండ్‌గా మారుస్తానని చెప్పిన ఎమ్మెల్యే జోగు రామన్న మూసీనదిగా మార్చారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ అన్నారు. ఈ సందర్భంగా మహా జన సంపర్క్ అభియాన్‌లో భాగంగా గురువారం పట్టణంలోని వివిధ కాలనీల్లో పర్యటించగా ఖానాపూర్ చెరువును సందర్శించారు. ప్రత్యేక రాష్ట్రం తర్వాత ఎమ్మెల్యేగా ఉన్న జోగు రామన్న ఖానాపూర్ చెరువును శుభ్రపరిచి మినీ ట్యాంక్బండ్‌గా మారుస్తానని వాగ్దానం చేశారు. కానీ ట్యాంక్ మాట దేవుడెరుగా చెరువు కబ్జా అవుతున్న పట్టించుకోకపోవడానికి ఆంతర్యం ఏమిటో చెప్పాలన్నారు. 140 ఎకరాల ఈ చెరువు ప్రస్తుతం 40 ఎకరాలకు కుచించిపోయిందన్నారు. ఈ చెరువుపై ఆధారపడ్డ మత్స్యకారుల కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. చెరువు నిర్వహణ లేక మురికి కూపంగా మారిందని, కనీసం చెరువులోని గుర్రపు డెక్కలను కూడా తీసే పరిస్థితిలో నేడు మున్సిపాలిటీ కూడా లేదని హెద్దేవా చేశారు. నేడు ఈ చెరువులో కనీసం చేపలు కూడా పెంచే పరిస్థితి లేదు, పట్టణంలోని మురికిని అంతా కూడా ఈ చెరువులోకి మళ్లిస్తున్నారు చెరువును నాశనం చేస్తూ చెరువు భూమిని బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే జోగు రామన్న చేస్తున్న నీతిమాలిన



పనులను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి ఒకరిపైన ఉందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పట్టణ నాయకులు, జోగు రవి, ఆకుల ప్రవీణ్, రఘుపతి, సోమ రవి, రాము, చిలుకూరి జ్యోతిరెడ్డి, ముకుంద్, దినేష్ మటోలియ, భీమ్‌సేన్‌రెడ్డి, వేదవ్యాస్, జ్యోతి, విజయ్, శివ, గోపి, నిఖిల్, నాయకులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-బేల

బేలలో డిగ్రీ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయా లని ఏబీవీపీ జిల్లా ఎస్ఎఫ్‌డి కన్వీనర్ ఓం ప్రకాష్ డిగ్రీ విద్యార్థులతో కలిసి డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓం ప్రకాష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో కొనసాగిన డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని ఈ నెల 13 నుంచి ప్రారంభమయ్యే చివరి సెమిస్టర్లకు కాకతీయ యూనివర్సిటీ అధికారులు అనాలోచిత నిర్ణయంతో తొలగించడం సరికాదన్నారు. ఇక్కడి డిగ్రీ విద్యార్థులు 32 నుంచి 50 కిలో మీటర్ల దూరంలోని జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాయాలంటే తీవ్ర ఇబ్బందికరంగా మారనుందని తెలిపారు. 500 కు పైబడి విద్యార్థులకు దూరభారంతో పాటు ఆర్థిక భారం, సకాలంలో ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు .ఒకసారి మండల కేంద్రం మరోసారి ఆదిలాబాద్‌లో తరుచూ పరీక్ష కేంద్రాన్ని మార్చుతూ అధికారులు విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుకుంటున్నారని ఆరోపించారు . వెంటనే యూనివర్సిటీ అధికారులు స్పందించి పునరాలోచించి డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని బేలలో శాశ్వతంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల పరీక్షలను బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ హాస్టల్ కన్వీనర్ మడవార్ హరీష్ రెడ్డి, అజయ్, కృష్ణ, ప్రీతం, సాయి, శ్రీనివాస్, అనూష్, విద్యార్థులు పాల్గొన్నారు.

బడీడు పిల్లల్ని పాఠశాలలో చేర్పించాలి



నవతెలంగాణ-తలమడుగు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం గురువారం రుయ్యాడి గ్రామంలో విజయవంతంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటికే 22 మంది విద్యార్థులను పాఠశాలలో నమోదు చేశారు. ప్రధానోపాధ్యాయుడు దిలీప్‌రెడ్డి తెలిపారు. మన ఊరు మన బడి ప్రాజెక్టు ద్వారా బడిలో అన్ని వసతులు కల్పించడం నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఇది సాధ్యం అయిందని ప్రధానోపాధ్యాయులు దిలీప్‌రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల వైస్ చైర్మెన్ ఉత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్ అభివృద్ధి పనుల పరిశీలన



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుండి డాక్టర్ లెన్, గాజులపేట్ వరకు చేపట్టిన ఫుట్‌పాత్ అభివృద్ధి పనులను గురువారం మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ పరిశీలించారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషి, సహకారంతో నిర్మల్ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని అన్నారు. మంత్రి కృషితో రూ.2 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. అనంతరం సంబంధిత అధికారులను, ఫుట్‌పాత్ నిర్మాణ పనుల గూర్చి అడిగి తెలుసుకున్నారు. చైర్మెన్ వెంట ఏఈ హరిభూవన్, సంబంధిత మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

జీలుగ విత్తనాల పంపిణీ



నవతెలంగాణ-దస్తురాబాద్

మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రాల్లో గురువారం ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్ జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని పేరిక పల్లె, రాంపూర్, దస్తురాబాద్‌లోని వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి ఏఆర్ఎస్ చిరుకానుకను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింగారి కిషన్, వైస్ ఎంపీపీ భుక్యా రాజు నాయక్, జెడ్పీటీసీ శారద శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజనర్సు, మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పీఎం ఏబిహెచ్ఐఎం కింద నిధులు మంజూరు

నవతెలంగాణ-నిర్మల్

ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద నిర్మల్ జిల్లా ఆస్పత్రికి కు రూ.23.75 కోట్లు మంజూరు అయినట్లు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దేవేందర్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు, క్రిటికల్ కేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అప్‌గ్రేడ్ చేయడం, బలోపేతం చేయడం కోసం నిధులు కేటాయింపు జరిగిందని తెలిపారు.

పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కడెం

మండలంలోని సారంగాపూర్ మున్నూరు కాపు సంఘంలో జరిగిన ఖానాపూర్ పట్టణానికి చెందిన ఉల్లి సుదర్శన్‌చారి కుమారుడి వివాహం గురువారం జరుగగా ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండలంలోని కొండూకూర్ గ్రామంలోని ఎస్‌కె ఫంక్షన్ హాల్లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాజలింగం కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గొల్ల వేణుగోపాల్, నచ్చన్‌ఎల్లాపూర్ సర్పంచ్ బొడ్డు గంగన్న, సారంగాపూర్ సర్పంచ్ రాజారెడ్డి, కడెం మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గేట్ ప్రవేశ పరీక్షలో ఆడే రూపేష్ ఉత్తమ ప్రతిభ

నవతెలంగాణ-బోథ్



ఇటీవల విడుదలైన గేట్ ప్రవేశ పరీక్షలో మండలంలోని పూల్‌సింగ్ నాయక్ తండ గ్రామానికి చెందిన ఆడే రూపేష్ 4,315 ర్యాంకు సాధించాడు. ట్రిబుల్ ఐటీ బాసరలో సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన రూపేష్‌కు మద్రాసులోని ఐఐటీలో హైడ్రాలిక్ అండ్ వాటర్ రిసోర్స్ ఇంజనీరింగ్‌లో సీటు లభించింది. కాగా గ్రామస్తులు ఆయన అభినందించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని రోటిగూడ గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ నాయకులు పి.నగేష్ తండ్రి సత్తయ్య, రాగం మహేష్, దండేవేని దేవయ్య కుటుంబాలను బుధవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. వారి వెంట మండల ప్రధాన కార్యదర్శి ఫసీ ఉల్లా, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి హేమంత్ చారి, మండల కార్యదర్శి లాకావత్ తిరుపతి, మండల ఉపాధ్యక్షుడు గాజుల సత్తన్న, బీనవేణి గంగన్న, సీనియర్ నాయకులు వంగల నర్సయ్య, వాసాల రాజేశం, ఉప్పు కొమురయ్య ఉన్నారు.

వర్షాధార పంట విస్తీర్ణం అంచనా వేయాలి

నవతెలంగాణ-కౌటాల

ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో ఏఈఓలు పర్యటించి రెండు రోజుల్లోగా 2022 వర్షాధార పంట విస్తీర్ణం గ్రామ కమిటీల ద్వారా స్థిరీకరణ చేయాలని మండల వ్యవసాయ అధికారి పాలకుర్తి రాజేష్ అన్నారు. ఆయ గ్రామాల సర్పంచ్‌లు, రైతు సమితి సభ్యులు, గ్రామ పెద్దలు ఏఈఓలు కలిసి వర్షాధార విస్తీర్ణం, స్తీరికరణ నివేదిక ఇవ్వాలని వ్యవసాయ అధికారి కోరారు. ఇందులో భాగంగా చెరువులు కుంటలు బావులు బోర్ బావులు వల్ల నీటి పారుదల విస్తీర్ణం ముందుగా సేకరించి, గ్రామంలో సాగులో ఉన్న భూమి నుంచి మినహాయించాలని వ్యవసాయ అధికారి సూచించారు. మండలంలోని గుండాయిపేట్ గ్రామంలో ఏఇఓ చౌదరి అంజన్న వర్షాదార పంటలపై రైతులతో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు పంటల సాగు విస్తీర్ణంపై సమాచారం సేకరించారు. ఈ సమావేశంలో రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం



నవతెలంగాణ-సిర్పూర్(టి)

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సీడీపీఓ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు అక్షరాభ్యాసం ప్రతి అంగన్వాడి కేంద్రాలలో చేయించాలని సూచించారు. అంగన్‌వాడీలకు పేద కుటుంబాలకు సంబంధించిన పిల్లలు వస్తారని దీని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం అక్షరభ్యాసం చేయించడం జరుగుతుందని, అలాగే పిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి పౌష్టిక ఆహారంతో పాటు విద్య ఉచితంగా అందిస్తారని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు గమనించి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు మానసికంగా ఎదుగుదల తక్కువ ఉంటుందని, కావున ప్రైవేటు పాఠశాలలకు పంపి వారిని మానసికంగా ఇబ్బంది పెట్టవద్దని ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించినటువంటి అంగన్‌వాడీ కేంద్రాలకే పంపాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల చైర్మన్ ఇర్ఫత్ హుస్సేన్, అంగన్‌వాడీ టీచర్స్ వనమాల, రుక్మిణి, ఉమా, అర్చన, విమల, కల్పనా, షబీర బేగం పాల్గొన్నారు.

గౌడన్నలకు రూ.లక్ష సాయం అందించాలి

నవతెలంగాణ-రెబ్బెన



గౌడ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష అర్థిక సాయం అందించాలని మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసరి అంజనేయులుగౌడ్ అన్నారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటిలో గురువారం గౌడ సంఘ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ చేతి కుల వృత్తుల వారికి రూ.లక్ష గ్రాంట్ ప్రకటించిన దానిలో గౌడ్‌లకు చోటు లేకపోవడం వారిని విస్మరించడం శోచనీయమన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ మొదటి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి గౌడ్లను రాజకీయంగా ఆర్థికంగా ఎదగకుండా ఎలాంటి సాహయ సహకారాలు అందించకుండా అణిచివేతకు గురి చేస్తున్నారని, ఏజెన్సీ గీతా కార్మికులకు లైసెన్సుల పునరుద్ధరణ చెట్లు ఎక్కే మిషన్లు మోపెడ్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందించలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1 శాతం జనాభా కూడా లేని బ్రాహ్మణులకు కోకాపేటలో 16 ఎకరాల భూమి కార్పోరేషన్‌కు రూ.200 కోట్లు.10 లక్షల దళిత బంధు మిగతా కులాలకు గొర్రెలు, బర్రెలు. వ్యాన్లు ఇచ్చిన కేసీఆర్ గౌడ గీతా కార్మికుల ఆర్థిక ఎదుగుదలకు ఏమి చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క గీతా కార్మికునికి రూ.లక్ష గ్రాంట్ బైక్.ఏజెన్సీ గీతకార్మికుల లైసెన్సుల పునరుద్ధరణ బ్రాందీ షాపుల్లో 50 శాతం వాటా అందించాలని డిమాండ్ చేస్తూ రేపటినుండి రాష్ట్రవ్యాప్తంగా మండల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల10న అన్ని కలెక్టరేట్‌ల ముందు ధర్నాలు చేపట్టాలని గౌడ్‌లకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గోలేటి గౌడ సంఘం అధ్యక్షులు గట్టు ప్రభాకర్ గౌడ్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చేపూరి వెంకట్ స్వామి గౌడ్, రాష్ట్ర నాయకులు మోడం కిషన్ గౌడ్, జిల్లా కార్యదర్శి కేసరి కిషన్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి చేపూరి నవీన్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు అరిగెల మధుకర్‌గౌడ్, చేపూరి మోహన్ గౌడ్, కేసరి శ్రీనివాస్‌గౌడ్, సృజన్ గౌడ్, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి అన్ని చర్యలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మత్స్యకారుల అభివద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆదివాసిభవన్‌లో మత్స్యశాఖ ఆద్వర్యంలో నిర్వహించిన చేపల ఆహార పండుగలో జడ్పీటీసీ నాగేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత చేప పిల్లల పంపిణీ పథకంతో స్వరాష్ట్రంలో మత్స్యకారుల జీవితాల్లో సీఎం కేసీఆర్ కొత్త వెలుగులు నింపారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతోనే తెలంగాణలో నీలి విప్లవానికి శ్రీకారం చుట్టినట్లు అయిందని, గుక్కెడు మంచి నీళ్ళ కోసం గోస పడ్డ ప్రాంతం ఇప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుందన్నారు. మత్స్య సంపద కళ్ళ ముందు కనబడుతుందని, మత్స్య సంపద పెరగడంతో మత్స్య కారులకు ఆదాయం తో పాటు ప్రజలకు ఆరోగ్యం పెంపొందుతుందన్నారు. చేపలంటే కోస్తా ప్రాంతం దిగుమతి చేసుకుంటారనే భావన ఉండేదని ప్రస్తుతం చేపలను ఉత్తర భారతంతో పాటు విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నామన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో పెరిగే తెలంగాణ చేపలకు మంచి డిమాండ్ ఉందని తెలిపారు. అనంతరం వంటకాలు రుచి చూసారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, వినోద్, సాయి పాల్గొన్నారు.

చెస్ రాష్ట్ర స్థాయి పోటీలను విజయవంతం చేయండిలి

నవతెలంగాణ-రెబ్బెన

చెస్ రాష్ట్ర స్థాయి పోటీలను విజయవంతం చేయాలని కుమురంభీం జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట సుధాకర్ తెలిపారు. గురువారం గోలేటిలోని సీఈఆర్ క్లబ్‌లో మాట్లాడారు. సింగరేణి పాఠశాలలో 9,10,11 తేదిల్లో ఓపెన్ చెస్ రాష్ట్ర స్థాయి పోటీలు ఉంటాయని తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, జడ్పీ చైర్మన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, కోనేరు కొనప్ప హజరవుతారన్నారు. రాష్టంలోని 33 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలరాజ్ శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు బోగే ఉపేందర్, కోశాధికారి కుమ్మరి మల్లేష్, జాయింట్ సెక్రటరీ కేసరి ఆంజనేయులుగౌడ్, ఎం.రవీందర్ పాల్గొన్నారు.

పంటల సాగుపై సర్వే

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

మండలంలోని కోసిని గ్రామంలో గురువారం ఏఈఓ సృజన పంటల సాగుపై సర్వే నిర్వహించారు. వర్షాధార పంటలు, బావులు, బోర్ల ఆధారంగా, కోసిని కెనాల్ ఆధారంగా సాగు చేస్తున్న పంటల వివరాలను రైతులను అడిగి నమోదు చేశారు. ఏ రైతు ఎన్ని ఎకరాల్లో ఏ విధమైన సాగునీటి వనరుల ద్వారా సాగు చేస్తున్నారన్న విషయాలను నమోదు చేసినట్టు ఏఈఓ సృజన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నగునూరి శ్రీనివాస్‌గౌడ్, రైతులు రవి, శ్రీనివాస్, ఆనందరావు పాల్గొన్నారు.

స్పష్టతలేని అంగన్వాడీల ఉద్యోగోన్నతులు


- జిల్లా వ్యాప్తంగా ఆరుగురికి ఉద్యోగోన్నతి
- పునరాలోచనలో అధికారులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో మార్చి నెలలో అంగన్వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న ఆరుగురు హెల్పర్లకు అంగన్వాడీలుగా పదోన్నతి ఇస్తూ అధికారులు ఉత్తర్వులు విడుదల చేశారు. ఇక్కడ వరకు బాగానే జరిగిన తర్వాత పరిణామాలు ప్రస్తుతం పదోన్నతుల విషయంలో వివాదాస్పదమయ్యాయి. పదోన్నతులు అక్రమంగా ఇచ్చారంటూ సీఐటీయూ నాయకులు పీడీ దృష్టికి తీసుకువెళ్లడం వెనక్కి తీసుకోకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించడంతో రెండు పదోన్నతులను నిలిపేసి మిగతా నలుగురికి పదోన్నతి ఇచ్చారు. అధికారుల తీరుపట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నిబంధనలు పాటించలేదని అనుమానాలు

గతంలో అంగన్‌వాడీ ఆయాలకు పదోన్నతి పొందాలంటే 10 సంవత్సరాల అనుభవం ఉండడంతోపాటు 35 సంవత్సరాలు నిండని వారు అర్హులుగా నిబంధన ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం 2023 జనవరిలో నోటిఫికేషన్ ద్వారా పదోన్నతులు కల్పించాలని సూచించింది ఇంటర్మీడియట్ ఉన్న వారిని మాత్రమే అంగన్వాడీలుగా భర్తీ చేస్తామని నోటిఫికేషన్లో పేర్కొన్నారు ఇక్కడే అసలు ఇబ్బంది ప్రారంభమైంది. పదోన్నతి మార్చిలో ఇవ్వడం దానిలో వారికి సరైన క్వాలిఫికేషన్ లేకపోవడంతో అధికారులు పదోన్నతుల విషయంలో సమాధానం



Memo. No.22/PWO/ASF/2023 Dt.02-03-2023

చెప్పడంలో స్పష్టత కొరవడింది.

జిల్లాలో ఆరుగురికి పదోన్నతులు

అంగన్‌వాడీ హెల్పర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆరుగురిని టీచర్లుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. దీనిలో జైనూరు మండలంలోని కొండిబాగోడా, గోండుపటార్ కాగజ్‌నగర్‌లోని కౌసర్‌నగర్. వడ్డెరబస్తి, ఇందిరమార్కెట్, వాంకిడిలోని ఎనగొందిలలో పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. కాగజ్‌నగర్ కేంద్రంలో పదోన్నతి వివాదాస్పదం కావడం పదోన్నతులను ప్రశ్నిస్తూ కొంతమంది కోర్టుకు వెళ్లడంతో వడ్డెర బస్తి ఇందిరా మార్కెట్ పదోన్నతులు నిలిపివేశారు. తాజాగా జైనూరు మండలం కొండిబగూడలో ఇచ్చిన పదోన్నతి కూడా సంబంధిత హెల్పర్‌కు 45 సంవత్సరాలు దాటాయని వాపస్ తీసుకుంటున్నట్లు తెలిసింది.

పదోన్నతులపై పునరాలోచనలో అధికారులు

అంగన్‌వాడీ పోస్ట్ కోసం అనేకమంది ఎదురుచూస్తున్న సందర్భంలో హెల్పర్లకు ఇచ్చిన పదోన్నతులపై అధికారులు పునరాలోచనలో పడ్డట్టు తెలిసింది. పదోన్నతుల విషయంలో అధికారులు అంతర్గతంగా ఒకరి మీద ఒకరు నెట్టుకుంటూ సరైన సమాధానం చెప్పడం లేదు. ఏదైనా విభాగంలో పనిచేస్తున్న వ్యక్తికి పదోన్నతి ఇవ్వాలంటే అనేక రకాల కృత్యాలు పూర్తి చేయాల్సి ఉంటుంది. అదేది జరిగినట్లు కనిపించడం లేదు. ఏది ఏమైనా పదోన్నతులపై అధికారులు పునరాలోచనలో పడ్డట్టు తెలుస్తోంది.

పదోన్నతులపై విచారణ చేస్తున్నాం

సావిత్రి, డీడబ్ల్యూఓ, ఆసిఫాబాద్

జిల్లాలో ఆరు మందికి ఇచ్చిన పదోన్నతులపై విచారణ చేస్తున్నాం. ఇప్పటికే ఇద్దరికీ పదోన్నతి ఆపేసాం. జైనూరు మండలంలో కూడా ఒక అంగన్వాడీ వయసు ఎక్కువగా ఉన్నట్లు నిర్ధారణ అయింది. తప్పుడు ధృవీకరణ పత్రాలు ఇచ్చినట్లు ధ్రువీకరించాము. ఆ పదోన్నతి కూడా రద్దు చేస్తాం.

కన్నుల పండువగా చెరువుల సంబురం

నవతెలంగాణ-కోటపల్లి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆలుగామ గ్రామంలోని చింతలచెరువు వద్ద జనగామ సర్పంచ్ గట్టు లక్ష్మణ్ గౌడ్, ఆలుగామ సర్పంచ్ కుమ్మరి సంతోష్ ఆధ్వర్యంలో చెరువుల పండగ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కట్ట మైసమ్మకు బోనాలు సమర్పించుకున్నారు. సందర్భంగా సర్పంచ్ గట్టు లక్ష్మణ్ గౌడ్, సర్పంచ్ కుమ్మరి సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ఆచార కార్యక్రమాలని తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుందని అన్నారు. తమ పూర్వకాలంలో తాత, ముత్తాతలు ఆచరించిన చెరువు పండుగ కార్యక్రమాన్ని వెలుగులోకి తీసుకొచ్చి ప్రతి గ్రామంలో చెరువు పండగ చేయాలని కేసీఆర్ ఆలోచనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చెరువుల పూడికలు, చెరువు పునరుద్ధరణ పనులతో నీటినిల్వల శాతాన్ని పెంచి తెలంగాణ రైతుల జీవితాలలో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు.



కాసిపేటలో..

కాసిపేట : మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో ఘనంగా ఊరూర చెరువులు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. బతుకమ్మలతో డప్పుల్ల చప్పుల్లతో నృత్యాలతో ర్యాలీగా ఆయా గ్రామస్తులు తమ చెరువులు వద్ద పూజలు చేశారు. మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు. వంటా వార్పు నిర్వహించి అక్కడే సహంపక్తి భోజనాలు చేశారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది దినోత్సవ కార్యక్రమంలో గురువారం ఊరురా చెరువుల పండుగ కార్యక్రమాన్ని మండలంలో వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి మహిళలు బతుకమ్మలతో, బోనాలతో ర్యాలీగా వచ్చి చెరువులకు చేరుకొని ముందుగా కట్ట మైసమ్మకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం బతుకమ్మలు ఆడారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజ్ అలీ, మండల స్పెషల్ ఆఫీసర్ తారామణి, ఈఓ కృష్ణమూర్తి, ఏపీఎం దుర్గయ్య పాల్గొన్నారు.



కోటపల్లిలో..



సిర్పూర్(టి)లో..

11న ప్రజాగర్జన సభను విజయవంతం చేయండి



రామకృష్ణాపూర్‌లో..

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

కొత్తగూడెంలో ఈ నెల 11న సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎండీ అక్బర్ అలీ అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం ఆర్‌కే ఓసీపీ గని మీద నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సింగరేణి ప్రయివేటీకరకు వ్యతిరేకంగా పోరాటం చేయవల్సిన సందర్భం వచ్చిందని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను ఆధాని, అంబానీలకు కట్టబెట్టి ప్రభుత్వ ఆస్తులను పూర్తిగా ప్రయివేటు పరం చేయాలని చూస్తున్నారని అన్నారు. సింగరేణి లో 23 నెలల ఏరియర్స్ రావడం కోసం, లాభాల వాటా సాధన కోసం ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని కార్మిక సోదరులకి పిలుపునిచ్చారు. సింగరేణిలో ఉన్న అనేక రకాల పెండింగ్ సమస్యలు పరిష్కరించుకోవడం కోసం కొత్తగూడెంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు కార్మికులు, కర్షకులు, మేధావులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కేపీ ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు ఇప్పకాయల లింగయ్య, ఆర్‌కే ఓసీపీ ఫిట్ సెక్రటరీ ఎ.ఆంజనేయులు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

రెబ్బెన : గోలేటి ఏఐటీయూసీ కేఎల్ మహేంద్ర భవనంలో 11వ తేదీన జరుగు కొత్తగూడెం ప్రజాగర్జన బహిరంగ సభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి మాట్లాడుతూ సింగరేణిలో ప్రయివేటీకరణ కేంద్రం ఆపివేయాలని కొత్తగా చేపట్టబోయే గనులను సింగరేణికి కేటాయించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఆర్గనైజేషన్ కార్యదర్శులు బీ.జగ్గయ్య, మారం శ్రీనివాస్, మీ సచంద్రశేఖర్, ఖైరు కూడా ఫిట్ కార్యదర్శి జూపక రాజేష్, సహాయ కార్యదర్శి దివాకర్, కాంట్రాక్ట్ కార్మికుల సంఘం బ్రాంచ్ కార్యదర్శి చల్లూరి అశోక్, సహాయ కార్యదర్శి సాగర్‌గౌడ్, నాయకులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



రెబ్బెనలో..

నిబంధనల మేరకు పరీక్షలు నిర్వహించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో జూన్ 12వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్‌మీడియట్ సప్లమెంటరీ థియరీ పరీక్షలను బోర్డు నిబంధనల మేరకు సజావుగా నిర్వహించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. గురువారం డీఐఈఓ కార్యాలయంలో పరీక్షా నిర్వాహకులు చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్, కస్టోడియన్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 8 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపాలరు. పరీక్షా నిర్వాహకులు రెవెన్యూ, వైద్యం, పోలీస్, ఎలక్ట్రిసిటీ, పోస్టల్, ఆర్టీసీ, తదితర లైన్ డిపార్ట్ మెంట్ల అధికారులుతో సమన్వయ పర్చుకోవాలని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున నీరు,



నీడ తదితర సౌకర్యాలు విద్యార్థులకు కల్పించాలని సూచించారు. గైర్హాజరైన విద్యార్థుల బార్ కోడ్ స్కానింగ్ కొరకు మొబైల్ ఆప్ వినియోగంపై వీడియోను సైతం ప్రదర్శించారు. 8 పరీక్షా కేంద్రాల్లో ఉదయం ప్రథమ సంవత్సరం మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని, పరీక్షకు ఒక గంట ముందు అనగా 8 గంటల నుండే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని, ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు పరీక్ష వేళలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు 1284, 113 ఒకేషనల్ మొత్తం 1397 విద్యార్థులు కాగా, ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 623, 118 ఒకేషనల్ మొత్తం 738 విద్యార్థులు పరీక్ష రాయనున్నారన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు నైతం శంకర్, తిరుపతి పాల్గొన్నారు.

బాలికను మోసం చేసిన ఆటో డ్రైవర్

నవతెలంగాణ-జన్నారం

పెండ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి శారీరకంగా వాడుకొని బాలికను మోసం చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. రెండవ ఎస్సై రాథోడ్ థానాజీ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జన్నారం గ్రామానికి చెందిన ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఆటో డ్రైవర్ మహమ్మద్ మునీర్ భార్య అనారోగ్యంతో ఉండటంతో అదే గ్రామానికి చెందిన 17 ఏండ్ల బాలికను పెండ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి సంవత్సరం నుంచి శారీరకంగా వాడుకున్నాడు. ఈ నెల 6వ తేదీన పెండ్లి ఎప్పుడు చేసుకుంటావని మునీర్‌ను అడుగగా, నిన్ను పెండ్లి చేసుకోను అని నీ దిక్కున చోట చెప్పుకో అని నానా బూతులు తిట్టి ఇంకొకసారి నన్ను పెండ్లి చేసుకోమని అడిగితే చంపేస్తానని బెదిరించాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ మహ్మద్ మునీర్ పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ ఆదేశించారు. గురువారం పంచాయతీరాజ్ శాఖ అధికారులతో అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వంతెనలు రహదారుల పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న వేళ ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలన్నారు. వర్షాలు పడే లోపు పనులు పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. వంతెనలు పూర్తయిన చోట మిగిలిన అప్రోచ్ రోడ్డు పనులను కూడా పూర్తి చేయాలన్నారు. పనులు చేయడంలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ రామ్ మోహనరావు, డీఆర్‌డీఓ సురేందర్, పంచాయతీరాజ్ డీఈ కృష్ణ పాల్గొన్నారు.

హామీల అమలులో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-దండేపల్లి

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు గోపతి రాజన్న ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఇచ్చిన హామీల అమలు పూసే లేదు ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడుతుండడంతో కేసీఆర్ మోసపూరిత హామీలు, పథకాలతో ప్రజలను ఆకర్షించి మళ్లీ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన విమర్శించారు. మండలంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటన్నింటినీ పక్కనపెట్టి ఇప్పుడు కొత్తగా జిల్లాలో ప్రారంభోత్సవాలు చేస్తున్నారని విమర్శించారు. మండలంపై స్థానిక ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే ఎన్నో సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం చూపేవారని ఆయన అన్నారు. మండలంలో ఇంటర్ కళాశాలకు సొంత భవనం లేదని అన్నారు. రబీ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో కడెం ప్రాజెక్టు ఎత్తును పెంచి కాలువల మరమ్మత్తులు యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. గూడెం లిఫ్ట్ పైప్ లైన్ మరమ్మతులు నాసిరకంగా చేపడుతున్నారని అధికారుల పర్యవేక్షణ కరువైందని ఆరోపించారు. గూడెం గ్రామానికి ప్రత్యేక లిఫ్టు ఏర్పాటు చేస్తానని చెప్పి ఇప్పటికీ ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ వర్షాలకు గోదావరి ప్రభావానికి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని ఇంతవరకు అందించలేదని పంట నష్టపరిహారం ఇప్పటివరకు ఇవ్వలేదని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు రుణమాఫీ చేయలేదని విమర్శించారు. దళిత బంధు పథకం దళితులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ముష్క కార్తీక్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండ నరేష్, మండల ఉపాధ్యక్షులు చీపురిశెట్టి శ్రీనివాస్, ఉపసర్పంచులు దుమ్మని సత్తయ్య మాలవత్ రాజు నాయకులు ముత్తినేని మల్లేష్, సీపతి సతీష్, పోష, భూమేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పల్లెపల్లెకు పాల్వాయి పాదయాత్ర

నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని లంబడిహెట్టి, గుప్పగూడెం గ్రామాలలో పల్లె పల్లెకు పాల్వాయి, గడప గడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా గురువారం 29వ రోజు పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గ బీజేపీ నాయకులు డా.పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ ప్రాణహిత ప్రాజెక్టును అటకెక్కించి, తూర్పు ఆదిలాబాద్ జిల్లాకు తీరని అన్యాయం చేసిన కేసీఆర్, కోనప్ప చెరువుల సంబరాల పేరిట రైతులను మరోసారి మోసం చేయడానికి సిద్ధమవుతున్నారని దుయ్యబట్టారు. ఒక చెరువు గాని, ఒక కాలువ గాని, ఒక కుంట గాని నిర్మించకుండా ఒక ఎకరానికి సాగునీరు ఇవ్వకుండా కేవలం రైతులను మభ్య పెట్టే కార్యక్రమం చేస్తున్నారని విమర్శించారు. రైతులు ఈ చెరువుల సంబరాలకు వచ్చే ప్రజాప్రతినిధులను, అధికారులను ఎక్కడికక్కడ నిలదీయాలని అన్నారు. కార్యక్రమంలో అజ్మీరా శంకర్ నాయక్, ధరావత్ శంకర్ నాయక్, అజ్మీరా బలరాం, జాటోత్ దేవాజి, నపావట్ కృష్ణ, బానోత్ ధనరాజ్, జాటోత్ విఠల్, ఎల్ములే మల్లయ్య, కుకడకార్ రమేష్, మైదం శంకర్, సిడాం రావుజి, బొమ్మ రమేష్ పాల్గొన్నారు.

నేటి కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-రెబ్బెన

మంచిర్యాల సమీకృత కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి శుక్రవారం వస్తున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, అన్ని వర్గాల వారు పెద్ద ఎత్తునా తరలిరావాలని కోరారు.

గొర్రెల పెంపకందారుల సంఘం వైస్ ఛైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-జన్నారం

గొర్రెల మేకల పెంపకదారుల సంఘం తపాలాపూర్ గ్రామ వైస్ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన పన్నాల విజయ్‌ను గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్ శాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, రెండో విడత గొర్రెల పంపకాన్ని త్వరలో ప్రారంభిస్తుందన్నారు. యాదవులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. సంఘ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-దిలావర్‌పూర్

దిలావర్‌పూర్, నర్సాపూర్-జి మండలాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ గురువారం నుండి చేపట్టారని మండల విద్యాధికారి కస్తూరి శంకర్ తెలిపారు. ఉన్నత పాఠశాలలకు గురువారం, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు శుక్రవారం అందజేస్తారని తెలియజేశారు. పాఠశాల పున:ప్రారంభం రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తామని పేర్కొన్నారు.



చుక్క నీరందించని వారు సంబరాలు చేస్తున్నారు

కాగజ్‌నగర్ : గడిచిన ఐదేళ్ల కాలంలో చుక్కనీరందించని బీఆర్ఎస్ పార్టీ నేతలు దశాబ్ది ఉత్సవాలంటూ సాగునీటి సంబరాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని బీజేపీ రాష్ట్ర నాయకులు కొంగ సత్యనారాయణ విమర్శించారు. గురువారం కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు సాగునీరందించామని చెపుతూ చెరువు కట్టలపై మద్యం, మాంసంతో సంబరాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రైతులకు న్యాయం జరుగుతుందని భావించామని, కాని మంత్రులు, ఎమ్మెల్యేలు, కేసీఆర్ కుటుంబమే బాగుపడిందని అన్నారు. రైతుల రుణమాఫీ లేదని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదని, అకాలవర్షాలతో నష్టపోయిన రైతులకు పంట పరిహారం రాలేదని, మరెందుకు సంబరాలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ జి వీరభద్రచారి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు గోలెం వెంకటేష్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్తు అశోక్ పాల్గొన్నారు.

గిరిజనుల బతుకులు అస్తవ్యస్తం..!

- ఓపెన్‌కాస్టు ప్రారంభంతో భూములు కోల్పోతున్న గిరిజనులు
- న్యాయం చేయాలని డిమాండ్
- లేదంటే కదలబోమని స్పష్టం



నవతెలంగాణ - రెబ్బెన

అడవిపై ఆధారపడి బతుకుతున్న గిరిజనుల బతుకులు సింగరేణి ఓపెన్‌కాస్ట్‌లతో అస్తవ్యస్తమతున్నాయి. ఓపెన్‌కాస్ట్‌లో భూములు కోల్పోతున్న మండలంలోని సోనాపూర్ గ్రామస్తులు తమకు న్యాయం చేయాలని సింగరేణి అధికారులను కోరుతున్నారు. న్యాయం జరగకుంటే గ్రామాలను ఖాళీ చేసేది లేదని గిరిజనులు స్పష్టం చేస్తున్నారు. నూతన ఓసీ ప్రారంభోత్సవంలో భాగంగా బొగ్గుగనుల విస్తరణ, నూతన గనుల ప్రారంభోత్సవాల పేరిట దట్టమైన అడవిలో జీవనం సాగిస్తున్న అడవి బిడ్డలను వాటికి దూరం చేస్తున్నారు. ఆవాసాలతో పాటు వ్యవసాయ భూములను సైతం సింగరేణి స్వాధీనం చేసుకొని తమకు కష్టాలు తెచ్చిపెడుతోందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత సింగరేణి అధికారులతో పాటు కలెక్టర్ తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు. నూతన ఓపెన్‌కాస్టుల పేరుతో పల్లెలకు వచ్చి సింగరేణి అధికారులు సర్వే చేస్తున్నారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఊరికి వచ్చి సర్వేలు నిర్వహిస్తున్నారని గిరిజనులు పేర్కొంటున్నారు. 'ఏండ్ల తరబడి అడవిలో జీవనం కొనసాగిస్తున్నాం. సుమారు 40 కుటుంబాలతో పాటు వంద ఎకరాల భూములు ఉన్నాయి. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. వ్యవసాయ భూములను కోల్పోతే బతికేది ఎట్లా'. అంటూ గిరిజనులు వాపోతున్నారు. ప్రధాన డిమాండ్లను సింగరేణి యాజమాన్యం ఒప్పుకుంటేనే ఇక్కడి నుండి వెళ్లడానికి ఒప్పుకుంటాం. పక్కా ఇల్లు కట్టించి ఇచ్చి, ఒక్కొక్కరికి 10 ఎకరాల భూమితో పాటు సింగరేణి సంస్థలో ఒకరికి ఉద్యోగం ఇస్తామంటేనే ఖాళీ చేయడానికి ఒప్పుకుంటామని పేర్కొంటున్నారు. లేదంటే ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడి నుండి వెళ్లబోమని గిరిజనులు స్పష్టం చేస్తున్నారు.

సమాచారం ఇవ్వకుండా సర్వేలు

\- సిడాం రాజేశ్వర్, వార్డు సభ్యులు



సింగరేణి యాజమాన్యం కొత్త గనులు ప్రారంభంలో భాగంగా ఊరికి వచ్చి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వేలు నిర్వహిస్తున్నారు. దాదాపు ఇక్కడ 40 కుటుంబాలు ఉండగా వంద ఎకరాల భూమి కలిగి ఉన్నాం. సింగరేణి యాజమాన్యం ఓపెన్‌కాస్టు పేరుతో మమ్మల్ని ఖాళీచేయిస్తే సింగరేణి సంస్థలో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఐదెకరాల భూమి, ఇల్లు ఇస్తేనే ఖాళీ చేస్తాం. లేదంటే ఇక్కడి నుండి ఎక్కడికి వెళ్లం.

ఇంటికొక ఉద్యోగం ఇస్తేనే ఖాళీ చేస్తాం

\- సిడాం రతుబాయి, సోనాపూర్



ఎన్నో ఏండ్ల నుండి గ్రామంలో నివసిస్తున్నాం. ఇంత చక్కని అడవి, మంచి వాతావరణంలో బతుకుతున్నాం. మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కొత్త ఓసీ, గనుల విస్తరణలో భాగంగా సింగరేణి అధికారులు వచ్చి ఊరిలో సర్వేలు నిర్వహిస్తున్నారు. సింగరేణి యాజమాన్యాన్ని తాము కోరుతున్నది ఒక్కటే ఒకవేళ మేము ఇక్కడి నుండి ఖాళీ చేయాల్సి వస్తే సింగరేణిలో ఇంటికొక ఉద్యోగం, ఐదెకరాల భూమి, పక్కా ఇల్లు కట్టిస్తేనే ఖాళీచేస్తాం. లేదంటే ఇక్కడి నుండి కదిలేది లేదు.

మంత్రిని సన్మానించిన మున్సిపల్ పాలకవర్గం

నవతెలంగాణ-నిర్మల్

ఇటీవల సీఎం కేసీఆర్ నిర్మల్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ భవన సముదాయాన్ని, పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి జిల్లా కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కృషి సహకారంతో పట్టణ అభివృద్ధికి మున్సిపాలిటీకి నిధులు మంజూరు చేసిన సందర్భంగా గురువారం మున్సిపల్ కార్యాలయ చైర్మెన్ ఛాంబర్‌లో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎర్రవోతు రాజేందర్, మున్సిపల్ పాలకవర్గం సభ్యులు మంత్రిని గజమాలతో ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి హామి ఇచ్చారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి



నవతెలంగాణ-దిలావర్‌పూర్

మండలంలోని కాల్వ గ్రామంలో గురువారం బీజేపీ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను ప్రతి సంవత్సరం పెంచుకుంటూ పోతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పండించే వరి, మొక్కజొన్న, పత్తి, పెసర, మినుము, కందులు తదితర పంటలకు గిట్టుబాటు ధరలను పెంచుతూ రైతులను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రోడ్లమీదనే కుప్పలు కుప్పలుగా రోజుల తరబడి ఉంచడంతో ధాన్యం వర్షాలకు కొట్టుకపోతుందని అన్నారు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. సెంటర్‌లలో నిలిచి ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, మద్దతు ధర కల్పించి, ప్రభుత్వం రూ.500 బోనస్‌గా ప్రకటించి, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ నాయుడు మురళీధర్, బీజేపీ నిర్మల్ జిల్లా కార్యదర్శులు మిట్టపల్లి రాజేందర్, కోరిపల్లి శ్రావణ్‌రెడ్డి, మండల అధ్యక్షులు శైలేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి హరీష్, మండల కార్యదర్శి నరేష్ రెడ్డి, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ నర్సయ్య, మహేష్, చరణ్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీళ్లు సరఫరా చేసి ఓట్లు అడగాలి

నవతెలంగాణ-బాసర

బీదరెల్లి గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ నీరు సరఫరా చేసిన తర్వాతే వచ్చే ఎన్నికలలో ఓట్లు అడగాలని బీజేపీ సీనియర్ నాయకులు మోహన్‌రావు పటేల్ అన్నారు. గురువారం పల్లె పల్లెకు బీజేపీ గడప గడపకు మోహన్‌రావు పటేల్ కార్యక్రమంలో భాగంగా ఆయన బీదరెల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి సరఫరా చేస్తేనే వచ్చే ఎన్నికలలో ఓట్లు అడుగుతామని అన్న మాటకు కట్టుబడి ఉండాలని అన్నారు. ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం లేదని ఆరోపించారు. సీఎం కేసీఆర్ కేంద్ర పథకాలను పేర్లు మార్పు చేసి గొప్పలు చెప్పుకోవడం పరిపాటిగా మారిందని అన్నారు. రాష్ట్రంలో కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే ప్రజల సమస్యలు తీరుతాయని తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయినాథ్ పటేల్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డాటా కలెక్షన్‌పై రైతులకు అవగాహన

నవతెలంగాణ-అదిలాబాద్‌రూరల్

డాటా కలెక్షన్‌పై డీఏఓ పుల్లయ్య ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం తంతోలి గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో వ్యవసాయ అధికారి అశ్రఫ్, ఏఈఓ నరేష్, సర్పంచ్ మడావి లక్ష్మీభీంరావు, ఎంపీపీ సెవ్వ లక్ష్మి జగదీష్, పిఏసిఎస్ చైర్మన్ పరమేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల అంశం కోర్టులో ఉన్నందున వాటిని పరిష్కరించి వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని పీఆర్‌టీయుటీఎస్ జిల్లా అధ్యక్షులు ఏటుకూరి శ్రీనివాస్‌రావు కోరారు. గురువారం హైద్రాబాద్‌లోని పీఆర్‌టీయు భవన్‌లో నిర్వహించిన అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ఆయనతో పాటు ప్రధాన కార్యదర్శి ఆడె ప్రకాష్ ప్రాతినిధ్యం వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, జీఓ నెం, 317 బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, స్వంత జిల్లాలకు బదిలీ చేసే అవకాశం కల్పించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు టైంస్కేల్ కల్పించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వేతనాలలో తేడాలను సవరించాలని, పెండింగ్‌లో ఉన్న ట్రెజరీ బిల్లులు ఈ నెలాఖరులోగా క్లియర్ చేయాలని, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని, తాత్కాలికంగా విద్యావాలంటీర్లను నియమించాలని ఆ సమావేశంలో మాట్లాడారు.

బాసరలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. శ్రీ కృష్ణ యాదవ సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి తెలంగాణ దశాబ్ది ఉత్సావాల్లో భాగంగా మన ఊరు మన పండగను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని సంఘల నిర్మాణానికి ఆలయ అభివృద్ధికి పాటు పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా బీరప్ప ఆలయ నిర్మాణానికి రూ.12 లక్షలు, శ్రీ కృష్ణ యాదవ సంఘ నిర్మాణానికి రూ.3లక్షల ప్రొసీడింగ్ ఆయా సంఘ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్ రావు, వైస్ ఎంపీపీ నర్సింగ్ రావు, జెడ్పీటీసీ వసంత రమేష్, ఎంపీటీసీ రమేష్, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ రామారావు, బీఆర్ఎస్ కన్వీనర్ శ్యామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్ రమేష్ రావు, కోఆప్షన్ మెంబర్ సయ్యద్ అలీ, మల్కాన్న యాదవ్, బలగం దేవేందర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఆంజనేయ విగ్రహా ప్రతిష్టాపన

నవతెలంగాణ-నిర్మల్

నిర్మల్ రూరల్ మండలంలోని ఎల్లపల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం అంజనేయస్వామి విగ్రహాన్ని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హాజరై ప్రతిష్టించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాలు అభివృద్ధికి నోచుకున్నాయని, నియోజకవర్గంలో 900 మందిరాలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఎల్లపల్లి గ్రామంలో రూ. కోటి 65 లక్షలతో 6 ఆలయాలను నిర్మించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని, తద్వారా మనసు ఆహ్లాదంగా ఉంటుందని అన్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ కలెక్టరేట్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రోడ్డు ప్రారంభించుకున్నట్లు తెలిపారు. జూలై నెల నుండి సొంత స్థలం ఉన్నవారికి గృహ లక్ష్మీ పథకం ద్వారా ప్రభుత్వం మూడు లక్షలు సాయం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మి రెడ్డి, జెడ్పీటీసీ జీవన్ రెడ్డి, ఆత్మ చైర్మెన్ గంగారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గంగాధర్, పీఏసీఎస్ చైర్మెన్ బొండ్ల గంగాధర్, నాయకులు అల్లోల మురళీధర్ రెడ్డి, ఎస్.రాజా పాల్గొన్నారు.

ఉచితంగా రోగ నిరోధక శక్తిని పెంచే మందు పంపిణీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

జిల్లా కేంద్రంలో మృగశిర కార్తెను పురస్కరించుకుని రోగ నిరోధక శక్తిని పెంచే గుళికలను గురువారం సిసిఐ సమీపంలో గల వైద్య ఆయుర్వేదిక్ రీసర్చ్ సెంటర్లో పంపిణీ చేశారు. దీనికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం యువరాజ్ వైద్య దంపతులు, కుటుంబీకులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రజలకు గుళికల పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ కార్యక్రమంలో పాల్గొని ఆయుర్వేదిక్ మందును వేసుకున్నారు. ఉబ్బసం వ్యాధి నియంత్రణకు వైద్య ఆయుర్వేదిక్ రీసెర్చ్ సెంటర్ ద్వారా మందు పంపిణీ చేస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యుడు యువరాజ్ వైద్య మాట్లాడుతూ దమ్ము, ఉబ్బసం వ్యాధి నియంత్రణతో పాటు రోగనిరోధక శక్తిని పెంచేందుకు మందును ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. రుతువులు మారే సమయంలో వచ్చే వ్యాధుల నుండి తట్టుకోవడానికి ఆయుర్వేద మందు పని చేస్తుందని పేర్కొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు

నవతెలంగాణ-దస్తురాబాద్

మండలంలోని భూత్కూర్ గ్రామంలో ముత్యాల పోచమ్మ ఆలయంలో రెండు రోజులతో పాటు సంతాన నాగదేవత సింహ వాహనం, బలి పీఠం, ద్వీప స్తంభం విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవాలు భక్తుల సహకారంతో కొనసాగుతున్నాయి. కాగా గురువారం అమ్మవారి భక్తురాలు రేషాచార్యుల బృందం ఆధ్వర్యంలో ఆలయ పరిసరాలలో సంతాన నాగదేవత, సింహ వాహనం బలి నీలం, గండ ద్వీప స్తంభం విగ్రహాల ప్రతిష్టాపన చేశారు. అత్యంత వైభవంగా పంచాకుండాత్మక మహా చండీ యాగ హోమాలను నిర్వహించారు. దండీ హోమంలో జెడ్పీటీసీ శారద శ్రీనివాస్, ఎంపీపీ సింగరి కిషన్, మారాజు పోసవ్వ, భూక్యా రాజు నాయక్ దంపతులు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు తిరుపతి, బీఆర్ఎస్ ప్రతినిధి జాడి గోపి, ఆకుల రోహిత్ పరిష్ట, చక్రరాజాదర్య, రామణచార్య, ప్రణయ్. పాల్గొన్నారు.

ఘనంగా ఊరూరా చెరువు పండగలు

నవతెలంగాణ-దిలావర్‌పూర్

ఊరూరా చెరువు పండుగలు గురువారం ఘనంగా నిర్వహించారు. చెరువు కట్టమీద వెలసిన కట్ట మైసమ్మకు బోనాలు అర్పించి పూజలు నిర్వహించారు. మహిళలు బతుకమ్మలతో ర్యాలీగా వచ్చి చెరువులో నిమజ్జనం చేశారు. సంబరాలలో జడ్పిటిసి రమణారెడ్డి, ఎంపిపి పాల్దె అక్షర అనిల్, సర్పంచ్ విరేష్ కుమార్, ఎంపిడిఓ మోహన్, ఎంపిఓ అజీజ్ ఖాన్, ఆయా గ్రామాల సర్పంచులు ఒడ్నం సవిత కృష్ణ, ఇట్టెడి గంగారెడ్డి, తిరుమల శ్రీనివాస్, నీలాబాయి రవి, సుంకరి సరిత రాజు, పోల పద్మ విక్రమ్, గుండ మధూకర్, తక్కల సంగీత, గంగలక్ష్మి భాగ్యారావు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నార్నూర్ : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఊరూరా చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఖంపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని చెరువు వద్ద ఐకెపి సిబ్బంది గ్రామ ప్రజలతో కలిసి పండుగను నిర్వహించారు. చెరువు ద్వారా కలిగే లాభాలను గ్రామప్రజకు వివరించారు. కార్యక్రమంలో ఏపిఎం రమేష్, సర్పంచ్ సలాం ఆనంద్‌రావ్, సీసీలు రాథోడ్ సంతోష్, కిషన్, రేవయ్య, గ్రామపటేల్ ఎస్‌హెచ్‌జి సభ్యులుచ విఓఏల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తలమడుగు : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేవాపూర్‌తో పాటు వివిధ గ్రామాల చెరువుల వద్ద గురువారం చెరువుల పండగలు ఘనంగా నిర్వహించారు. దేవాపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాపురావు హాజరయ్యారు. బతుకమ్మ ఆటపాటలతో వెంకటాద్రి చెరువు వద్దకు వెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి 9సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సీఎం కేసీఆర్ ఆదేశానుసారంతో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వస్తున్నట్లు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో పూడిపోయిన చెరువులను మిషన్ కాకతీయ ద్వారా పున:నిర్మాణం చేపట్టామన్నారు. 21 రోజులుగా ప్రతి గ్రామంలో పండగ వాతావరణంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఫాతిమా బేగం అబ్దుల్లా, ప్రత్యేక అధికారి, తహసీల్దార్ వనజ, ఇరిగేషన్ డిఈ ప్రేమ్ సింగ్, ఝరి పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ తోట వెంకటేష్, రైతుబంధు అధ్యక్షుడు గోక జీవన్‌రెడ్డి, నియోజక అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్, ఎంపీటీసీ చంటి, బి ఆర్ఎస్ నాయకులు కాటిపల్లి శ్రీనివాసరెడ్డి, సునీత, పల్లవి, ప్రమోద్, పాండు, లక్ష్మణ్, గంగాధర్, సత్యనారాయణ, దాస్ పాల్గొన్నారు.

దస్తురాబాద్ : మండల కేంద్రంలో గురువారం గంగపుత్రుల ఆధ్వర్యంలో ఊరురా చెరువుల పండగను ఘనంగా నిర్వహించారు. మున్యాల, బుట్టాపూర్, గొడిసిర్యాల గ్రామాల్లోనూ చెరువుల పండుగ ఘనంగా నిర్వహించారు. ఇంటింటా బోనాలతో చెరువుల వద్దకెళ్లి కట్ట మైసమ్మకు పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రేఖానాయక్ హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించడంలో ముందున్నారన్నారు. సీఎం కేసీఆర్ గంగపుత్రుల కొరకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ప్రతి గ్రామానికి నీరందేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింగారి కిషన్, జెడ్పిటిసి శారద శ్రీనివాస్, రైతుబంధు అధ్యక్షుడు సంతోష్, మండల అధ్యక్షుడు ఐలయ్య, సర్పంచులు బాదం నిరోషా లక్ష్మీరాజ్యం, ఒడిసె పోచమ్మ మాణిక్యరావు, డిటి సుజాత సత్యం, గంగపుత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


దిలావర్‌పూర్‌లో...

కడెం : దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని పలు గ్రామాల్లో చెరువుల పండగలు కన్నుల పండుగగా నిర్వహించారు. మహిళలు, చిన్నారులు బతుకమ్మలు ఆడి, డప్పు చప్పుళ్ల మధ్య కట్ట మైసమ్మకు బోనాలు సమర్పించి పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో సహపంక్తి భోజనాలు చేశారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రేఖానాయక్ పాల్గొన్నారు.

తాంసి : గ్రామ గ్రామాన పురాతన చెరువులను మిషన్ కాకతీయ నిధులతో పునరుద్ధరించడంతో రైతులు, మత్స్యకారుల కళ్లల్లో ఆనందం కనబడుతోందని ఎమ్మెల్యే బాపురావు అన్నారు. గురువారం వడ్డాడి మత్తడి వాగులో బోనం సమర్పించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహిళతో కలిసి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ఎంపీపీ మంజుల శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీదేవి పాల్గొన్నారు.

సారంగాపూర్ : బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన దేశానికే ఆదర్శంగా ఉందని ఎంపీపీ మహిపాల్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో చెరువుల వద్ద చెరువు పండుగ నిర్వహించారు. భాజాభజంత్రీల మధ్య మహిళలు మంగళహారతులతో ఊరేగింపుగా వెళ్లి కట్ట మైసమ్మకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్‌లు నారాయణరెడ్డి, మాణిక్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ ఆశ్రిత శ్రీనివాస్‌రెడ్డి, అడెల్లి ఆలయ చైర్మన్ చందు, బిఆర్ఎస్ కన్వీనర్ మాధవ్‌రావు పాల్గొన్నారు.


నార్నూర్‌లో...


తలమడుగులో...


దస్తురాబాద్‌లో...